

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

కార్మికుల పక్షాన నిలబడిన వారికే ఓట్లు వేస్తాం

- పోడు భూముల సమస్యల పరిష్కరించి, కేసులు ఎత్తేయాలి
- కార్మిక భవనం నిర్మించాలి
- కార్మిక, ప్రజాసంఘాల నాయకుడు అరుణ్ కుమార్

7లో...



రెండు రోజుల్లోగా ఓటర్ కార్డుల పంపిణీ పూర్తి..

- కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

3లో...





మానకొండూర్‌లో.. మిశ్రమ స్పందన



డాక్టర్‌కు, యాక్టర్‌కు మధ్య సమానంగా సానుకూల, ప్రతికూల అంశాలు

మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గానే పోటీ నెలకొనగా.. ఇరు పార్టీల అభ్యర్థులకు సానుకూల, ప్రతికూల అంశాలు సమానంగానే ఉన్నాయి. రెండు పార్టీల ప్రభావం ఏమేరకు కలిసొస్తుందో తెలియని పరిస్థితుల్లో అభ్యర్థుల గుణగణాలపైనే నియోజకవర్గంలో చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి స్థానికేతరుడనే ముద్ర ఉండగా.. ఆయన దురుసుతనం, వ్యవహారశైలితో దూరమకైన కీలకనేతలనూ ఇప్పటికీ సమన్వమయం చేసుకోకపోగా.. ఇతర పార్టీల్లో పెరిగిన కీలక కేడర్ వలసలకు అడ్డుకట్ట వేయలేకపోయారు. ప్రభుత్వ సంక్షేమం, సీఎం ఆశీర్వాదసభతో 'హ్యాట్రిక్' కోసం అగ్నిపరీక్షనే ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి స్థానికుడే అయినా ఎన్నికలప్పుడు తప్ప చుట్టచూపుగానే వస్తారనే భావన నెలకొంది. ప్రజాసమస్యలపై చేసిన పోరాటమూ పెద్దగా లేదనే చెప్పవచ్చు. రసమయిపై వ్యతిరేకత, కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారంటీలతో గెలుపు వరిస్తుందన్న ధీమాతో ఉండటం గమనార్హం.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

- సవాళ్ల మధ్య 'హ్యాట్రిక్' కోసం అగ్నిపరీక్షలో 'రసమయి'
- స్థానికేతరుడనే ముద్రకుతోడు దురుసుతనంతో పొసగని కేడర్
- ఇప్పటికీ సమన్వయంలేక.. ఇతరపార్టీల్లోకి పెరిగిన వలసలు..
- ఆశీర్వాదసభలో సీఎం ప్రసంగం, సంక్షేమపథకాలపైనే ఆశలు
- స్థానికుడైనా చుట్టపుచూపుగానే వస్తారని 'కవ్వంపల్లి'పై ముద్ర
- ఎన్నికలప్పుడు తప్ప నియోజకవర్గంలో తిరగరనే భావన...
- కాంగ్రెస్ 'ఆరుగ్యారంటీ'లపై ధీమా.. రసమయిపై వ్యతిరేకత కలిసొస్తుందన్న ఆశలు

2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మానకొండూర్ (ఎస్సీ) రిజర్వు స్థానంగా ఏర్పడింది. అయితే ఈ నియోజకవర్గంలోని మండలాలు మూడు జిల్లాల్లో వస్తరించింది ఉంది. శంకరపట్నం, మానకొండూర్, తిమ్మాపూర్, గన్నేరువరం, కరీంనగర్ జిల్లాలో ఉండగా.. బెజ్జంకి మండలం సిద్దిపేట జిల్లాలో చేరింది. ఇల్లంతకుంట మండలం రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉంది. 2009లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి ఆరెపల్లి మోహన్ టీడీపీ, టీఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థి ఓరుగంటి ఆనంద్‌పై విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం వచ్చిన 2014లో బీఆర్ఎస్ హవాలో టిక్కెట్ దక్కించుకున్న ప్రజాగాయకుడు రసమయి బాలకిషన్ ఎమ్మెల్యేగా గెలిచారు. తరువాతి 2018 ఎన్నికల్లోనూ గెలిచారు. ఈ రెండు ఎన్నికల్లోనూ ఆరెపల్లి మోహన్‌ను ఓడించారు. మారిన రాజకీయ పరిణామాలతో ఆరెపల్లి మోహన్ టిక్కెట్ ఆశతో అధికారపార్టీ బీఆర్ఎస్‌లో చేరి భంగపడ్డారు. తిరిగి 'హస్తం'గూటికి వద్దామనుకునే సరికి అప్పటికే 'కవ్వంపల్లి' పాగా వేయగా ప్రస్తుతం బీజేపీలో చేరి ఆ పార్టీ నుంచి పోటీకి దిగారు.

ప్రతికూలతల మధ్య 'హ్యాట్రిక్' కోసం 'రసమయి'కి అగ్నిపరీక్ష

రసమయి బాలకిషన్‌కు తొలి నుంచీ స్థానికేతరుడనే ముద్ర ఉంది. అయితే రాష్ట్రంలో బలంగా బీఆర్ఎస్ హవా ఉండటంతో ఆయనను రెండుసార్లు గెలిపించుకున్న జనంలో ఇప్పుడు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. అందుకు పార్టీలో ఎమ్మెల్యేకు, కీలక నేతల మధ్య ఏర్పడిన పొరపొచ్చాలే వ్యతిరేకతకు దారితీశాయి. వాటిని సమన్వయం చేసుకోకపోగా మరింత పెంచుకున్న ఆయన కొన్ని సందర్భాల్లో మాటలదురుసుతనంతో కేడర్‌లో అసహనానికి ఆజ్యంపోశారు. మరోవైపు బెజ్జంకి, గన్నేరువరం, ఇల్లంతకుంట మండలాల్లో స్థానిక సంస్థల్లో కీలకంగా ఉన్న

వివరాలు 4 లో...

హలో సార్.. ఏ పార్టీకి ఓటు వేస్తారు..!

- పలువురి నుంచి పదులసంఖ్యల్లో ఫోన్లు
- ఏ పార్టీకి అనుకూలం, వ్యతిరేఖం అంటూ అభిప్రాయ సేకరణ
- స్థానిక పార్టీ అభ్యర్థులపై ఆరా..
- సర్వే ఫలితాలపై ఆధారపడ్డ నేతలు



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎన్నికల వాతావరణం రోజురోజుకు వేడెక్కుతుంది. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. సమయం తక్కువ ఉండడంతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. దీనికి తోడు పలు పార్టీల అభ్యర్థలు తమ గెలుపుపై సర్వేలు చేయించుకుంటున్నారు. 'హలో సార్ మీ ప్రాంతంలో మీరు ఏపార్టీ అభ్యర్థికి ఓటు వేస్తారు'.. అంటూ పలువురు ఫోన్ కాల్ చేస్తూ ప్రజా అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు.

ఓ సెల్‌ఫోన్ నెంబర్ నుండి ఫోన్ వస్తుంది. అవతలి వ్యక్తి మాట్లాడుతూ హలో మేము పలానా సర్వే సంస్థ నుండి మాట్లాడుతున్నాం. మీరు ఏ నియోజకవర్గం ఏ పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తారు అంటూ వివరాలు తెలుసుకుంటారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. గత ఎన్నికల్లో మీరు ఏ పార్టీకి ఓటేశారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఏ పార్టీకి ఓటేస్తారు. ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది. మీరు ఏమి చేస్తారు. ఈ సారి సీఎం ఎవరైతే బాగుంటుంది అని క్షుణంగా ప్రజల నుండి వివరాలు సేకరిస్తున్నారు. కొన్ని రోజులుగా జరుగుతున్న

మిగతా 2లో...

ఓటుహక్కును వినియోగించుకోవాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నవతెలంగాణ-కరీంనగర్

భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ (సీబీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, ఓటు అవగాహన, పోటీల నిర్వహణ బహుమతుల ప్రధానం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కళాశాలలో చదివే దాదాపు ఆరు వందల మంది విద్యార్థులలో ఐదు వందల మందికి ఓటుహక్కును కల్పించడం జరిగిందని, వారందరు వారి ఓటుహక్కును బాధ్యతగా కచ్చితంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమ చివరగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, మెప్మా పీడీ, స్వీప్ నోడల్ అధికారి రామాచారి, అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి బి.రవీందర్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి, వైస్ ప్రిన్సిపాల్ జి.సమత, ఫీల్డ్ పబ్లిసిటి అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
2
కరీంనగర్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

మానకొండూర్‌లో మిశ్రమ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతలనూ పలు సందర్భాల్లో దూరం పెట్టారనే విమర్శలూ ఉన్నాయి. వారంతా ఓటర్లను ప్రభావితం చేసే నేతకావడడం, అందులో కొంత మంది ఇతరపార్టీల్లోకి వలసపోవడం, పార్టీలో ఉన్న వారిలోనూ వ్యతిరేకభావం ఉండటం ప్రస్తుతం రసమయి విజయానికి ప్రతికూలాంశాలుగా ఉన్నాయి. దానికితోడు ఇటీవలి కాలంలో పలు గ్రామాలకు వెళ్లిన రసమయికి తాగునీటి కోసమో.. లేక ప్రభుత్వ పథకాలపైనో ప్రజల నుంచి నిరసన గళం ఎదరవడం రిపీట్‌గా చోటుచేసుకున్నాయి. ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలో రసమయిని చుట్టుముట్టిన జనంతో రభసే ఏర్పడింది. ఇలా నియోజకవర్గంలో ఎగువ ప్రాంతంలో వ్యతిరేకతను మూటగట్టుకున్న ఆయనకు గెలుపై తీవ్ర ప్రభావాన్నే చూపనున్నట్టు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో ప్రభుత్వ సంక్షేమపథకాలు, పలు అభివృద్ధి పనులను చూపుతూ ప్రచారం సాగిస్తున్న ఆయనకు ఇటీవల సీఎం ఆశీర్వాదసభ సక్సెస్, ప్రతి ఇంటికీ దళితబంధు స్కీం హామీతో పార్టీ శ్రేణుల్లో గెలుపుపై ధీమా చిగురించినట్టుగా కనిపిస్తోంది.

ఆరుగ్యారంటీలు.. బీఆర్ఎస్‌లో వ్యతిరేకతపై 'కవ్వంపల్లి' ఆశలు

టీడీపీలో పని చేసిన కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ నియోజకవర్గం నుంచి గతంలో గట్టి పోటీయే ఇచ్చారు. రేవంత్ వర్గం కావడంతో కాంగ్రెస్‌లో చేరి పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎదిగారు. ప్రస్తుతం మానకొండూర్ నియోజకవర్గం నుంచి 'హస్తం' అభ్యర్థిగా పోటీకి దిగారు. అయితే జిల్లా అధ్యక్షునిగా పార్టీలో ప్రభావం పెద్దగా లేదనే చర్చ 'హస్తం' శ్రేణుల్లో ఉంది. నియోజకవర్గంలో సమస్యలపై చేసిన పోరాటాలూ పెద్దగా లేవని చెప్పవచ్చు. ఇటీవల కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పెద్దపల్లి సభ నుంచి కరీంనగర్‌లో నిర్వహించిన రోడ్ షోకు జనాలను పోగేయడంలో జిల్లా అధ్యక్షునిగా ఈయన పాత్ర శూన్యమనే అపవాదూ వ్యక్తమైంది. ప్రధానంగా డాక్టర్ అయిన కవ్వంపల్లి దంపతులు హైదరాబాద్‌లో ఆస్పత్రి నిర్వహిస్తున్నారు. నియోజవర్గానికి చుట్టపుచూపుగా వచ్చిపోతారని క్యాడర్‌లో అభిప్రాయం ఉంది. దీనిని తొలగించుకునేందుక ఏడాదిగా నియోజకవర్గంలోనే ఉంటున్నారు. ఎన్నికలకు మూన్నెళ్ల ముందు నుంచేప్రచారంలో దిగారు. సౌమ్యుడిగా, హుందాగా ఉంటూ పార్టీల శ్రేణులను కలుపుకుపోతారనే సానుకూలత 'కవ్వంపల్లి'కి ఉంది. ఇదే సమయంలో బీఆర్ఎస్‌లో పొసగని నేతలు 'హస్తం'కి రావడం, ఆ పార్టీ పట్ల వ్యతిరేకత ఉన్న జనం చూపు తనపై ఉండటం, కాంగ్రెస్ ఆరుగ్యారంటీలూ కలిసొస్తాయన్న ధీమాతో గెలుపు కోసం ప్రయత్నిస్తున్నారు.

హలో సార్.. ఏ పార్టీకి ఓటు వేస్తారు..!

(మొదటి పేజీ తరువాయి)

సర్వే ఫలితాలపై బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మూడు ప్రధాన పార్టీలు ఆధారపడి ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సారి ఆయా పార్టీలు గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చారు. దీంతో పటు చోట్ల త్రీముఖ పోటీ నెలకొనడంతో ఎవరికివారే ఇలాంటి సర్వేలు చేయిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల్లో ఎలాంటి స్పందన ఉందోనని అధికార పార్ట ఆలోచిస్తుంటే కాంగ్రెస్, బీజేపి పార్టీలు మాత్రం ప్రభుత్వ వ్యతిరేకత దృష్టి సారించింది. తమకు అనుకూలమైన సర్వే సంస్థల్ని రంగంలోకి దించి, ఏ ప్రాంతంలో ప్రజల నాడి ఎలా ఉందో పసి గట్టే పనిలో ఉన్నాయి. సర్వే ఫలితానికి అనుగుణంగా తమ ప్రచార సరళి మార్చడం.. ఆయా సంఘాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి తమకు అనుకూలంగా మలుచుకునే యత్నం చేస్తున్నట్టు సమాచారం. అలాగే కొందరు నేతలు ఏకంగా సర్వే పత్రాలు అంటూ

ఇంటింటికి తిరుగుతు ఓటర్ల పేర్లు, వివరాలు తెలుసుకుంటున్నారు.

పొలిటికల్ సర్వే ఫివర్..

ప్రైవేట్ ఏజెన్సీలు, మీడియా సంస్థలు ,ప్రభుత్వ అనుబంధ సంస్థలు ,పార్టీలు సంస్థలు అన్ని ప్రజల్లో వాలిపోయి రకరాల సర్వేలు చేస్తున్నాయి. కొన్ని సంస్థలు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తుంటే మరికొన్ని సంస్థలు ఫోన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు. ఈ సర్వేల హడావుడి కారణంగా ఎన్నికల వేడి మొదలైంది. జిల్లా కేంద్రమైన కరీంనగర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్‌జిల్లాలో ప్రాంతాల్లో సర్వే నిర్విరామంగా కొనసాగుతుంది. ఏది ఏమైన నవంబర్ 30న ఓటర్లు ఇచ్చే తీర్పుతోనే నేతల భవితవ్యం అధారపడి ఉంది.

లక్ష రూపాయల జరిమానా..

నవతెలంగాణ - తిమ్మాపూర్ :

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన పోనగంటి అజయ్‌కి తహసీల్దార్ కోడెం కనకయ్య లక్ష రూపాయల జరిమానా విధించినారు. వివరాల ప్రకారం.. ఈ యేడాది ఆగస్టు 10న ఒక నేరం విషయంలో పొనగంటి అజయ్‌పై ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా అదే నెల 11న ఎస్సై ప్రమోద్‌రెడ్డి అతన్ని అరెస్టు చేశారు. అతన్ని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా తిమ్మాపూర్ తహసీల్దార్ ఎదుట సత్ప్రవర్తన గురించి బైండోవర్ చేశారు. అయినా పొనగంటి అజయ్ గత నెల 31న మరొక నేరం చేయగా అతనిపై ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో అజయ్‌ని ఎస్ఐ అరెస్టు చేసి, తిమ్మాపూర్ తహసీల్దార్ ఎదుట అతడి నేరచరిత్రను తెలుపుతూ బైన్‌డౌన్ చేశారు. దీంతో తహసీల్దార్ లక్ష రూపాయల జరిమానా విధించడం పాటు, అతని చర్యలపై ఆరు నెలల వరకు నిఘా కొనసాగుతుందని చెప్పారు.

ఎన్నికలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ - శంకరపట్నం :

శంకరపట్నం మండలం కరీంపేట్, గద్దపాక గ్రామాల్లో కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి సమక్షంలో బుధవారం ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కరీంనగర్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

స్థానికుడైన సుంకె రవిశంకర్‌నే గెలిపించుకుంటాం

బీఆర్ఎస్‌లో చేరిన కొండన్నపల్లి, గంగాధర యువకులు



యువకులకు కండువాలు కప్పి పార్టీలో చేర్చుకుంటున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ-గంగాధర

గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామానికి చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో బుధవారం ఆ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్ సమక్షంలో చేరారు. యువకులకు ఎమ్మెల్యే సుంకె కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని కొండన్నపల్లి యువకులు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కోసం పార్టీ మారిన తాము మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ వెంటే ఉంటామంటూ పార్టీలో చేరామని యువకులు తెలిపారు. స్థానికుడైన రవిశంకర్‌ను గెలిపించుకోవడానికి శాయశక్తుల కృషిచేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని, చొప్పదండి నియోజక వర్గ అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ తోనే సాధ్యమని భావించి పార్టీలో చేరామని యువకులు వివరించారు. అదేవిధంగా గంగాధర మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కూడా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకర్ రవిశంకర్ మాట్లాడుతూ తాను చేపట్టిన అభివృద్ధి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తన గెలుపుకు దోహదపడతాయన్నారు ప్రతి నాయకుడు కార్యకర్త వారం రోజులపాటు కష్టపడి ఇంటింటా గడప గడపకు ప్రచారం కారు గుర్తు ప్రచారం చేయాలని సూచించారు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు చేరికల కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్లు వెలిచాల తిర్మల్ రావు, దూలం బాలగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, సర్పంచులు వేముల దామోదర్, మడ్డపెల్లి గంగాధర్, కంకణాల విజేందర్ రెడ్డి, ముక్కెర మల్లేశం, యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు నాగరపు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ గునుకొండ బాబు, మాజీ ఎంపీపీ పడితపెల్లి కిషన్ తో పాటు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లోగా ఓటర్ కార్డుల పంపిణీ పూర్తి..

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-కరీంనగర్ : జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులను రెండు రోజుల్లోగా పంపిణీ పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 10 లక్షల 59 వేల 215 ఓటర్లలో ఇప్పటి వరకు 7 లక్షల 37 వేల 773 మంది ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు త్వరగా ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాకు వచ్చిన లక్ష 11 వేల 931 ఓటర్ గుర్తింపు కార్డులలో 1లక్ష 09వేల 509 కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, మిగతా ఓటరు గుర్తింపు కార్డులను రెండు రోజుల్లోగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆబ్సెంటీ ఓటర్ల కోసం 1195 పోస్టల్ బ్యాలెట్స్ 12డీ అందించడం, హోమ్ ఓటింగ్ కోసం 31 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలకు 1477 పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారి మహేశ్వర్, జీఎం డీసీసీ నవీన్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డీపీఓ వీర బుచ్చయ్య, డీఆర్డీఓ శ్రీలత, సీపీఓ కొమరయ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ ఉత్సవాలు



మాట్లాడుతున్న డాక్టర్ వర్ని

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో 62వ జాతీయ ఫార్మసీ ఉత్సవాల సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు 'మానసిక సమస్యలు - నివారణ మెదడు' అనే అంశంపైన కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి చెందిన మానసిక, నరాల నిపుణులు డాక్టర్ వర్ని హాజరై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని, మానసిక సమస్యల నివారణకు ఫార్మసీ విద్యార్థులందరూ తమ వంతు కృషిగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ మానసికంగా దృఢంగా ఉండటంతో పాటు జీవితంలో తను లక్ష్యాలను చేరుకోనే పద్ధతిలో ఖచ్చితంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నర్సింహ రెడ్డి, కళాశాల ఆచార్యులు అప్పారావు, రవీందర్ రెడ్డి, రాంప్రసాద్, చంద్రమౌళి, ధనుంజయ్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ - హుజురాబాద్ : పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో ప్రణవ్ బాబు సేవాదళ సభ్యులు బుధవారం ఇంటింటి ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించి చేతి గుర్తుపై ఓటు వేసి ప్రణవ్ బాబును ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, మహమ్మద్ కాలీద్ హుస్సేన్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, రావుల రాజేష్, ఎస్కే జలీల్, ఆది, పిట్టల అరుణ్, శనిగరపు అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

సెపక్‌టక్రా పోటీల్లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని విజయం



నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ విద్యారణ్యపురిలోని శ్రీచైతన్య ఐపీఎల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వొడ్నాల సహర్ష ఇంటర్నేషనల్ సెపక్‌టక్రా-ఛాంపియన్ షిప్‌లో విజయం సాధించారు. నవంబర్ 3 నుంచి 13 వరకు శ్రీలంక, బ్యాంకాక్‌లో నిర్వహించిన సెపక్ టక్రా పోటీలలో భారతదేశ జట్టుకు ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ స్థాయిలో గెలుపొంది భారతదేశంలో నెంబర్ వన్‌గా నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీచైతన్య కరీంనగర్ ఐపీఎల్ పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఆచార్య ఆధ్వర్యంలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు విద్యార్థిని సహర్షని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి సెపక్‌టక్రా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం రాజు అభినందించారు. విద్యా ప్రణాళిక విద్యార్థులను విద్యారంగంతో పాటు అన్ని రంగాలలో ముందుకూ తీసుకువెళ్లి విజయం సాధిస్తున్నామని, అంతర్జాతీయ స్థాయి ఆటల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ నిదర్శనమని రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మల్లంపాటి శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎంలు సదాశివ రెడ్డి, రాజు, కో ఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆచార్య, ఐపీఎల్ ఇన్‌ఛార్జి శ్రీకాంత్ రెడ్డి, సీ బ్యాచ్ ఇన్‌ఛార్జి మధుకర్, ఉపాధ్యాయులు ఏఓ కిషన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రంగు రాంప్రసాద్ బాబు, సుప్రజ, జోనల్ పీఈటీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేటి రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి



నవతెలంగాణ జమ్మికుంట

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విజయభేరి సభను జయప్రదం చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు, టి పి సి సి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తుమ్మేటి సమిరెడ్డి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్ష మందితో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రేవంత్‌రెడ్డి రానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని హుజూరాబాద్, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్, జమ్మికుంట మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు, యువకులు ,పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, నాయకులు ఎండి సలీం, శ్రీనివాస్, దాస్యం సత్యం, పనికెల శ్రీకాంత్, గారంపల్లి సంతోష్, మేకల రామస్వామి, కాగితం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు చరిత్రపై అవగాహన కలిగి ఉండాలి

పురావస్తు శాఖ సహాయ సంచాలకులు ఎన్.సాగర్



నవతెలంగాణ-కరీంనగర్

చారిత్రకపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడంతో పాటు చారిత్రక సంపదను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పురావస్తు శాఖ సహాయ సంచాలకులు ఎన్.సాగర్ అన్నారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా బుధవారం ఎస్ఆర్ఆర్ కళాశాలలో కరీంనగర్ పురావస్తు శాఖ సహాయ సంచాలకులు ఎన్.సాగర్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ కళాశాల చరిత్ర మొదటి, రెండో, మూడో సంవత్సరం విద్యార్థులకు వారసత్వ సంపద పరిరక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సాగర్ మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి చరిత్రపై కనీస అవగాహన కలిగి ఉండాలని, చారిత్రక సంపదను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్, హిస్టరీ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ ఆచార్యులు సుధాకర్, ఆచార్యులు రాజేందర్, పురాతత్వ పరిశోధకులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చొప్పదండి వైస్ ఎంపీపీ



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన చొప్పదండి వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందును బుధవారం చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు చొప్పదండి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డు సభ్యులు నూనె చందు, మారు తిరుపతిరెడ్డి, కల్లెపెల్లి కనుకయ్య కల్లేపల్లి సురేందర్, చిల్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పుల్కం గంగన్న బండపల్లి యాదగిరి, నరేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సేవ చేస్తే సేవ్ అవుతారు'

నవతెలంగాణ - జమ్మికుంట : 'సేవ చేస్తే సేవ్ అవుతారని మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. బుధవారం శ్రీ సత్య సాయి బాబా 98వ జయంతి వేడుకల సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయంలో సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రతిరోజు ఆహార పదార్థాలను తీసుకెళ్లడానికి టిఫిన్ బాక్స్ , వాటర్ బాటిల్ విత్ బ్యాగ్‌తో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్, సభ్యులు డాక్టర్ సత్యం సావిత్రి, గౌరిశెట్టి సత్యనారాయణ, గన్ను ఉపేందర్, మురికి మహేందర్, చందా శివకుమార్ పాల్గొన్నారు.

గర్శకుర్తిలో పోలీసు, స్పెషల్ యాక్షన్ టీమ్‌ల తనిఖీ, కవాతు



నవతెలంగాణ-గంగాధర : గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో బుధవారం సాయంత్రం పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీంలు ప్రత్యేక తనిఖీలు, కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్, ఎస్సై అభిలాష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని, ఉల్లంఘిస్తే కేసులు తప్పవన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు శాంతి భద్రతలకు, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న పలు గ్రామాల్లో వీధి సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేలా చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ యాక్షన్ టీంలు, ఎస్సైలు తిరుపతి, ఉపేంద్ర చారి, పోలీసులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో స్వేచ్ఛయుత వాతావరణం కల్పించాలి

- ఓడేడు సర్పంచ్ బక్కారావుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మంథని అభ్యర్థి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మంథని ఓడేడ్ సర్పంచ్

నియోజకవర్గంలో స్వేచ్ఛయుత వాతావరణం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు అన్నారు. మహాముత్తారంలో ఓడేడు సర్పంచ్ బక్కారావుపై దాడిని శ్రీధర్‌బాబు తీవ్రంగా ఖండిస్తూ మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీధం ‾బాబు మాట్లాడుతూ.. కిష్టాపూర్ గ్రామంలో ఎన్నికల



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

ప్రచారం చేస్తుండగా ముత్తారం మండలం ఓడేడు గ్రామ సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఆయన భార్య పద్మపై కొందరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హత్యాయత్నం చేశారని తెలిపారు. ఈ ఘటనలో బక్కారావుకు తీవ్ర గాయాలు కాగా ప్రస్తుతం అతడి ప్రాణానికి ముప్పు ఉందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి తమ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల నిర్వ హణకు ప్రశాంతంగా వాతావరణం లేదని, ఎన్నికల అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. మంథని నియోజకవర్గాన్ని సున్నితమైన ప్రాంతంగా పరిగణించి, శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రత్యేక భద్రతా బలగాలను మోహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరణలో బీఆర్ఎస్, బీజేపీ విఫలం

- కాంగ్రెస్ కోరుట్ల అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు

నవతెలంగాణ-మల్లాపూర్

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణలో బీఆర్ఎస్, బీజేపీ రెండు విఫలం అయ్యాయని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వెంపేట గ్రామం నుంచి, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు పదో నిరసన పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు భరోసా పథకం అమలు అవుతుందన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ, ప్రజా స్వామ్య, సామాజిక తెలంగాణ కాంగ్రెస్‌కు సాధ్య పడు తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన చక్కెర ఫ్యాక్టరీ మూసి



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు

వేయడమా, బీఆర్ఎస్ అధికారంలో రావడం రైతులకు శాపంలా మారిందని ఆరోపించారు. షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. చక్కెర కర్మాగార భూములను అమ్మేందుకు నిజా మాబాద్ ఎంపీ అరవింద్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపీ బాండ్ పేపర్ ధర్మపురి అరవింద్ ఫ్యాక్టరీ కొనుగోలు చేసి నడిపిస్తానని కళ్ళబొళ్ళు మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జువ్వడి కష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్, మెట్‌పల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు భూలక్ష్మి బూచిరెడ్డి, రైతులు కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అధ్యక్షుడు మారుతి, కొంతం రాజం, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి జువ్వాడి నర్సింగరావును గెలిపించాలని ఆయన సతీమణి జువ్వాడి రజిని కోరారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. కమీషన్ల ప్రభుత్వానికి సరైన గుణ పాఠం చెప్పాలని ఓటర్లకు సూచించారు.

బీజేపీ, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ-మెట్‌పల్లి

కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మెట్‌పల్లిలోని వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో కోరుట్ల నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, గ్రంథాలయ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం గీత కార్మిక పింఛను, గీత కార్మికుల ప్రమాద బీమా ఐదు లక్షలు, ప్రమాదవశత్తు చెట్టుపై నుంచి పడి గాయపడితే ఆర్థిక పరిహారం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాని దాన్నారు. తెలంగాణ నీరా పేరుతో దేశంలోని మెట్రో నాగరాల్లో నిరా సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈత, తాటి మొక్కలు నాటించడం హరితహారంలో భాగంగా జరిగిందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనయుడు కల్వకుంట్ల సంజయ్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘ అధ్యక్షుడు పూదారి సుధాకర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



మెట్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ మండ లాల్లోని ముత్యంపేట, గ్రామాలకు చెందిన గౌరీశెట్టి, గౌడ, రజక, యాదవ, గంగపుత్ర సంఘాల సభ్యులు, మల్లాపూర్ మండలంలోని కేశవపూర్ గ్రామానికి చెందన మాల,మాదిగ సంఘల సభ్యులు బిఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, వేములకుర్తి, తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. నాన్న చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సర్పంచులు సోమ



ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

ప్రభాకర్, నేరెళ్ల హేమలత దేవేందర్, సున్నం నవ్య శ్రీ సత్యం, ఎంపీటీసీ దేశెట్టి మమత, నాయకులు నేమూరి సత్యనారాయణ, సున్నం సత్యం, దేశెట్టి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని సాతారం, నడి కూడా గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీకిలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే గ్రామాలలోకి వచ్చి ఓట్లు అడిగే నాయకులను ప్రజలు నమ్మవద్దని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి

- జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతావరణం లో పోలింగ్ జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్



మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

ప్రీత్ సింగ్ అన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను, అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్నీ ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారు లకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామన్నారు. ఎవరైనా ప్రలోభాల గురి చేసిన భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. డీఎస్పీ రవీందర్‌రెడ్డి, మెట్‌పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐలు ఉమసాగర్ ఉన్నారు.



కుల సంఘాల నాయకులతో సంజయ్ కుమార్

బీఆర్ఎస్‌లో చేరిన కుల సంఘాల నాయకులు

నవతెలంగాణ-రాయికల్

మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన ముదిరాజు, యాదవ, శాలివాహన కుల సంఘాల సభ్యులు, ఆలూరు గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి డాక్టర్ సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మురుగు నీటికి దారేది ?

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



జగిత్యాల పట్టణంలోని మెప్మా కార్యాలయం ఎదుట మురుగునీరు ఏరులై పారుతోంది. మున్సిపాలిటీ అనుసంధానంగా పని చేసే మెప్మా కార్యాలయం ఎదురుగా మురుగునీరు ఇలా ప్రవహిం చడంతో విమర్శలు వెల్లువెత్తున్నాయి. మురుగ నీరు నిల్వ ఉండడంతో చుట్టుపక్కల వారికి దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు నీరు వెళ్ళేందుకు అధికారులు స్పందించి దారి చూపాలని ఆ కాలనీవాసులు కోరుచున్నారు.

సిబ్బందికి శిక్షణ పూర్తి చేశాం

పెద్దపల్లి ఎన్నికల అధికారి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ -పెద్దపల్లి

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ ఎన్నికల నిర్వహణపై వీడియోకాన్ఫరేన్స్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఓటు సేకరించే ప్రక్రియను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి



నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజకవర్గ పరిధిలోని నర్రశాలపల్లి, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులకు, 80 ఏండ్లు పైబడిన వృద్ధులకు ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు 331 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం ప్రత్యేక నియోజకవర్గ ప్రాంతాన్ని 24 రూట్స్‌గా విభజించి, 24ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామని అన్నారు.

నవతెలంగాణ
5
జగిత్యాల - పెద్దపల్లి
గురువారం | 23 నవంబర్ 2023 | www.navatelangana.com

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్

రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఆకస్మికంగ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా అనుమానితులు డబ్బు తరిలించే అవకాశం ఉండటంతో బస్టాండ్, రైల్వే స్టేషన్స్, లాడ్జిలను, వాహనాలను తనిఖీ చేశారు. గోదా వరిఖని ఏసీపీ తులా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సిఐ ప్రమోద్ రావు సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలను బుధవారం నిర్వహించారు.



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ఓటు హక్కుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-గోదావరిఖని

రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్ఓ అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో రామగుండం ఆర్ఎఫ్సిఎల్ కార్మికులకు ఓటు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అదేవిధంగా నియోజక వర్గ పరిధిలోని మద్దిర్యాల, పొట్యాల, ఈసంపేట, ఎగ్లాస్పూర్, మడిపల్లి ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. చైతన్య రథంతో కళాజాతర బృందం ఓటు ప్రాధాన్యతను గేయ, ఆట, పాటలతో కార్మికులకు తెలియజేశారు .నవంబర్ 30న ప్రతి ఒక్క కార్మికుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావుఫ్ ఖాన్, స్వీప్ రామగుండం నోడల్ అధికారి స్వరూప రాణి, ఆర్ఎఫ్సిఎల్ సిబ్బంది, డీజీఎం హెచ్ఆర్ సోమనాథ్, సీఎంహెచ్ఆర్ వరణ్య శుక్ల, కళాజాతర బృందం కళాకారులు, జూనియర్ అసిస్టెంట్లు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆర్ఎఫ్సిఎల్ కార్మికులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన రాయేడి గంగారెడ్డి(30) బతుకుదెరువు నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లాడు. అక్కడ ఆరోగ్యం బాగా లేకపోవడంతో మూడు నెలల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు. సౌదీ పెళ్లెందుకు చేసిన అప్పులు ఎలా కట్టాలని బాధపడుతూ తల్లిదండ్రులతో చెప్పేవాడు. ఈ క్రమంలో ఈనెల 18న పురుగుల మందు తాగడు గమనించిన కుటుంబ సభ్యులు మెట్పల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్లోని చల్మెడ ఆనంద్రావు ఆస్పత్రికి తరలించి అక్కడ చికిత్స అందించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. తండ్రి రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ప్రజా ఆకాంక్షకు అనుగుణంగానే కేసీఆర్ పాలన

- 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు, ఆత్మహత్యలు
- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చందర్
- ముస్లిం, మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్తోనే సాధ్యం
- రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ-గోదావరిఖని:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలకనుగుణంగా సీఎం కేసీఆర్ పాలనను కొనసాగిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని మాట్లాడారు. 2018లో గెలిచిన తర్వాత, కరోనాతో రెండేళ్ల పాటు రామగుండంలో అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. ఆ తర్వాత కోట్లాది రూపాయలతో అభివృద్ధిని ఆపకుండా రామగుండం ఇతర నియోజకవర్గాలకు దీటుగా తీర్చిదిద్దానని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ విషయంలో ఏనాడు కూడా మడమ తిప్పలేదని ఆయన తెలిపారు. రామగుండం అభివృద్ధి కోసం నిరంతరంగ కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చందర్ ఇంటింటికి ప్రచారం చేపడుతూ.. బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు దుబాసి లలిత-మల్లేష్, బాలరాజ్ కుమార్, నాయకులు నడిపల్లి మురళీధర్రావు, పిటి స్వామి, నూతి తిరుపతి, పానుగంటి స్వామి, కాంపెల్లి సతీష్, జాహీద్ బేగ్, గాలి లింగయ్య, రాచకొండ శ్రీనివాస్, రవి, యాకూబ్ పాషా, గుర్రం పద్మ, నూతి సత్యవతి, మంజుల, రాజశేఖర్, బైరి శీను, సీతారాం, ఆడేపు రమేష్, కనకయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

ఆర్జీ 1 పరిధిలోని 2 ఏ బొగ్గు గనిపై ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమంలో చందర్ పాల్గొని కార్మికులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సింగరేణి కార్మికులను నడిరోడ్డు మీద పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముస్లిం, మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్తోనే సాధ్యం

ముస్లిం, మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్తోనే సాధ్యమని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీఅన్నారు. బుధవారం గోదావరిఖని మార్కండేయ కాలనీ బృందావన్ గార్డెన్స్లో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం, మైనార్టీల అభివద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. షాదీ ముబారక్తో నిరుపేద ఆడపిల్లల వివాహానికి చేయూత నందిస్తున్నారన్నారు. మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50ఏళ్లు పరిపాలించినా ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసారని, వారి సంక్షేమం కోసం కషి చేయలేదన్నారు. గంగానగర్కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీ, రహీం, మీర్జా, ఫయాజ్, బాబా, టిప్పు సుల్తాన్, సద్దాం హుస్సేన్, మెహబుబ్, చాంద్, మణి బిఆర్ఎస్లో చేరగా, వారికి వారు కండువాలు కప్పి ఆహ్వానించారు.



మాట్లాడుతున్న హోం శాఖ మంత్రి

సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను ఈనెల 24 తేదీన స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో చేపట్టనున్నట్టు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోనే బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్కుమార్, సర్పంచ్ షేర్ల లక్ష్మీపతి, నాయకులు కౌశిక హరి, మాదాసు రామ్మూర్తి, నడిపెల్లి మురళీధర్ రావు, మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్, చిప్ప రాజేశం, దొమ్మేటి వాసు, మండ రమేష్ గౌడ్, డాక్టర్ శ్రీహరి, కంది చంద్రయ్య, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది

రామగుండం స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:

ప్రజలు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణ అన్నారు. . స్థానిక 27వ డివిజన్ జై భీమ్ నగర్, గాంధీనగర్లో ములు గురు వీరన్న, అరవింద్ యాదవ్, ధనరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారు చెబుతున్న సమస్యలనువిని తాను గెలిచాక ఆ సమస్యలను తీరుస్తానని, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, అలాగే 24 గంటల మంచినీటి సౌకర్యం, మెరుగైన పారిశుధ్యం, కల్పిస్తానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని, ఇక్కడ రౌడీయిజం, భూకబ్జాలు, అవినీతి అంతమొందించాలంటే తిరిగి తనను మళ్ళీ ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదు సంవత్సరాలు సుపరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు. వజ్రం గుర్తు సీరియల్ నెంబర్ 23 చూసి ఓటు వేసి ఈ వజ్రాన్ని అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో జాలి రాజమణి, కల్లపల్లి నరేష్, కల్లపల్లి నరసయ్య, వైకుంఠం మధునయ్య, వెంకన్న, అక్కపెల్లి రాజ సునీల్ కుమార్, పెద్దపెల్లి రాకేష్, తాజుద్దీన్, యశ్వంత్, కార్తీక్, నిఖిల్, కుమార్ యాదవ్ తదితరులున్నారు.



మహిళలతో మాట్లాడుతున్న సోమారపు

ఓసిపి3లో సొమారపు బాయి బాట

ఓసిపి 3లో సోమవారపు సత్యనారాయణ బాయి బాట కార్యక్రమంలో బుధవారం నిర్వహించారు. సింగరేణి కార్మికులను ప్రతి ఒక్కరిని కలుస్తూ వజ్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య అరుణ్ కుమార్, ములుగురి వీరయ్య, పిడుగు కృష్ణ, రవి నాయక్ జనగామ రాయలింగు, సురేష్ పటేల్, సునీల్ కుమార్, అరవింద్ యాదవ్, కిషోర్, రాకేష్, తాజుద్దీన్, శ్యాంరాజ్, కపా సాగర్, దేవి కృష్ణ, యశ్వంత్, కార్తీక్, రాజేష్ నాయక్, అనిల్, నిఖిల్, గాలి పెల్లి సంపత్, రాజు, కుమారస్వామి, అభిలాష్, సతీష్, హనుమంతు, కోటేష్ కోట, రాజయ్య, లచ్చన్న తదితరులున్నారు.



మాట్లాడుతున్న సొమారపు సత్యనారాయణ

ఆదరించండి.. అందుబాటులో ఉంటా

నవతెలంగాణ-బుగ్గారం/ ధర్మపురి

మరోసారి ఆదరించండి అందుబాటులో ఉంటానని బీఆర్ఎస్ ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుగ్గారం మండల కేంద్రంతో పాటు గోపులాపూర్, చిన్నాపుర్, చంద్రయ్యపల్లె గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్ ప్రజలను అన్ని రంగాల్లో దగా వేసిందని ఆరోపించారు. ప్రజల ఆలోచించి మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా 24 గంటలు ఇచ్చే బారాస కావాలా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అసత్యాలు,అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారి మాటలను నమ్మద్దన్నారు. దళితుల తలరాతను మార్చే దళితబంధు గతం లో హుజురాబాద్ నియోజకవర్గంలో అమలు చేసిన విధంగా ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధువు ఇస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. గోపులపుర్ గ్రామానికి చెందిన బాదినేని అశోక్ ఆస్ట్రేలియాలో ఉన్నత విద్య అభ్యసిస్తు కొప్పుల ఈశ్వర్ ప్రచార ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం గ్రామ సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్,గోపులాపూర్ సర్పంచ్ కొమ్మినేని సుశీల నారాయణ, జడ్పీటీసీ బాదినేని రాజేందర్, ఎంపీపీ బాదినేని రాజమణి, వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుచెందర్, పార్టీ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహమాన్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాండ్ర సత్యనారాయణరావు, యూత్ మండలాధ్యక్షుడు కట్ట రాజేందర్ పాల్గొన్నారు.



బుగ్గారంలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

ధర్మపురి : ధర్మాపురి మండలంలోని తిమ్మాపూర్, బూరుగు పల్లి, రాయపట్నం గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 50 ఏండ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించింది కాంగ్రెస్, తాను ధర్మపురి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. అప్పుడు పేలిపోయే ట్రాన్స్ఫార్మర్లు, కాలిపోయే మీటర్లు, అర్ధరాత్రి దొంగోలే వచ్చే కరెంటు.. దానికి కాపాలా కాసేందుకు వెళ్లి ఎవరు పాముకుట్టి చనిపోతారో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. మళ్లీ ఆ రోజులు కావాలా? పేలిపోయే ట్రాన్స్ఫార్మర్లు కావాల్నా? మళ్లీ అలాంటి దిక్కుమాలిన పాలన కావాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. గంగపుత్రు లకు చేపపిల్లలు పంపిణీ చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేశామని చెప్పారు. తాను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



c m y k

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-మంథని

ముత్తారం మండలం ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపై మంగళవారం రాత్రి మహాముత్తారం మండలంలోని మీనాజీపేటలో జరిగిన దాడిని మాజీ మావోయిస్టు నేత, బందారపు చంద్రన్న తీవ్రంగా ఖండించారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఈ దాడిపై నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు సిగు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంథని ఎమ్మెల్యే మాజీ నక్సలైట్లకు లైసెన్సు లేని తుపాకులు కత్తులు ఇచ్చి దాడులు చేస్తున్నారని మధుకర్ చెప్పడం ఆయన దిగజారుడు చర్యకు నిదర్శనం అని ఆరోపించారు. కొన్ని దశాబ్దాలు ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం పోరాటం చేసిన తమను పుట్ట మధుకర్ అవమానపరిచేలా ప్రకటనలు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. అలాగే పైన నక్సలైట్లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఇచ్చిన హామీపై లొంగిపోయిన నక్సలైట్ల విషయంలో ఎలాంటి సానుకూల చర్యలు చేపట్లేదని తెలుపుతూ 5 ఎకరాల భూమి, రెండు గుంటల ఇంటి స్థలం ఇప్పిస్తానని పుట్ట మధుకర్ ఇచ్చిన హామీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిలబెట్టుకోలేక పోయా డన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాము కూడా తమ వంతు సహకారం అందించామని గుర్తు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ నక్సైట్ చంద్రన్న.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా విజయ్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన పీఎస్ విజయ్ కుమార్‌ను నియమించారు. తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణరావు, జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

విజయరమణారావు ఆస్తులపై విచారణ జరిపించండి

ఐటి అధికారులకు కాంగ్రెస్ నేత గోనె ఫిర్యాదు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు ఆ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి చింతకుంట విజయరమణారావు బినామి ఆస్థులపై విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ఆదాయపు పన్నుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. శాసన సభకు పోటీ చేసే అభ్యర్థి తన ఆదాయ, ఆస్థుల, స్థిర చరాస్థి వివరాలను దాచకుండా తెలియజేయాలని నిబంధన ఉన్నా, దానికి విరుద్ధంగా కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ఎన్నికల అఫిడవిట్లో వివరాలను పొందు పరచ లేదని ఆరోపించారు. రెండు పాన్ నంబర్లు కలిగి ఉండటం, ఆస్థుల వివరాలు దాచిపెట్టడం, దొంగదారిన డబ్బులను తరలించడం వంటి విషయలను స్పష్టం చేయలేదన్నారు. ఆదాయ మార్గాలను చూపించ కుండా అప్పులను మాత్రమే చూపించాడని, మరి అప్పులెలా చెల్లిస్తారని ప్రశించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఆ పార్టీకి చెందిన నాయకుడే ఫిర్యాదు చేయడం పట్ల పెద్దపల్లిలో చర్చనీయాంశంగా మారింది.

నిజాయితీపరులకు ఓటు వేసి గెలిపించాలి

జై భారత్ సంస్థ జాతీయ కార్యదర్శి కే. లోకనాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ,

నవతెలంగాణ-మంథని



మాట్లాడుతున్న జై భారత్ సమస్త జాతీయ కార్యదర్శి లోక్ నాథ్

నిజాయితీపరులకు ఓటు వేసి గెలిపించాలని జై భారత్ సంస్థ జాతీయ కార్యదర్శి కే.లోకనాథ్, సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సత్యనా రాయణ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఓటర్ చైతన్య సదస్సు యాత్ర పోస్టల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం కల్పించే విధంగా జై భారత సంస్థ తరఫున ప్రచారం చేస్తున్నామని, జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిజాయితీపరులను ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భారత్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి బోయ సుధాకర్, జాతీయ సహాయ కార్యదర్శి ఆంజనే యులు, మేకల మల్లేశం, మాధసి, పద్మ, పుల్లె, రాజేశ్వరి పాల్గొన్నారు.

గౌడ కులస్తులను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-యైటింక్లయిన్‌కాలని

గౌడ కులస్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సర్దార్ సర్వాయి పాపన్న, మోకు దెబ్బ సంక్షేమ సంఘం రామగుండం మండల అధ్యక్షుడు బీనవేని రవిగౌడ్ విమర్శించారు. విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న ప్రతీ జిల్లాలో నియోజకవర్గంలో గౌడ సంఘం ఆత్మ గౌరవ భవనాలు నిర్మిస్తానన్నారని, కానీ ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.గౌడ కులస్తులకు మోపెడ్ లు, సేఫ్టీ మోకులు ఇస్తానన్నారని కానీ అమలు జరగడం లేదన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గౌడ కులస్తులకు ఎక్స్ గ్రేషియా పెంచాలన్నారు.గౌడ కార్మికులకు ఫించను సదుపాయంలో ఉన్న నిబంధనలను సుల భతరం చేయాలన్నారు.

సర్పంచ్‌పై దాడిని నిరసిస్తూ బంద్, రాస్తారోకో

నవతెలంగాణ-ముత్తారం:



ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ సిరికొండ బక్కారావుపై దాడిని నిరసిసూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావుల ఆధ్వర్యంలో బుధవారం సంపూర్ణ బంద్ చేపట్టారు. రహాదారిపై రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రధాన అను చరులు మహాముత్తారం మండలంలో ప్రచారం చేస్తున్న టువంటి బక్కరావు మీద సుమారు 30 మంది భౌతిక దాడులకు దిగి గాయపరిచారని ఆరోపించారు. అక్కడ జరిగిన నిజానిజాలు గ్రామ ప్రజలకి తెలుసునని, పోలీసు యంత్రంగం పూర్తి విచారణ జరిపి దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, గాదం శ్రీనివాస్, కోల విజయ్, దాసరి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గోదావరిఖని టౌన్: మంథని నియోజకవర్గంలో ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ బాక్కా రావు, వారి కుటుంబ సభ్యులపై జరిగిన హత్యాయత్నంను ఖండిస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట బైఠాయించి, నిరసన తెలిపారు.

బిఆర్ఎస్ గుండాల దాడిని ఖండించిన ఆరేపల్లి హరీష్

ముత్తారం మండలం ఓడెడు గ్రామ సర్పంచ్ సిరికొండ బక్కారావుపై బిఆర్ఎస్ గుండాలు దాడి చేయడాన్ని బుధవారం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి హరీష్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య విత్తంగా ప్రజల మన్ననలు పొంది శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొని గెలవాలి తప్ప దాడులు చేసి భయభ్రాం తులకు గురిచేసి, ప్రజలను బెదిరించి ఓట్లు దండుకోవాలని చూడడం, బిఆర్ఎస్ నీచ సంస్కతికి అద్దం పడుతుందని ఆరోపించారు.

Format C-1

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate:.**KANDULA SANDHYA RANI**

Name of political party:.**BHARATIYA JANATHA PARTY (BJP)**

(Independent candidates should write "Independent" here)

Name of Election:.**TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency:. **23 RAMAGUNDAM**

I KANDULA SANDHYA RANI S/O, D/O W/O. POCHAIAH a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	(A) Pending criminal cases.			(B) Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. And Status of case	Section(s)of Acts concerned and brief Description of Offence(s)	Name of Court & Details(s) of Orders	Description of Offences(s) & punishment imposed
1	II Addl. Judl. Magistrate of Firtst Class, Godavarikhani	C.C.No 270/2023, 248/2023	U/Sec 341, 143, 186 r/w 149 I.P.C	Nill	Nill

Sd/- KANDULA SANDHYA RANI
BHARATIYA JANATHA PARTY (BJP)
23 RAMAGUNDAM

IN THE COURT OF THE HON'BLE ADDL. DISTRICT JUDGE AT: GODAVARIKHANI G.W.O.P.NO. 3 OF 2023

IN

Between:-
Chitakari Kiran ...Petitioner

AND

Chitakari Priyanka ...Respondant

To,
Chithakari Priyanka W/o. Kiran, Age: 25 years, Occ: Tailoring, R/O. H.NO.3- 76/1, Ramaiahpally village of Ramagiri mandal, Peddapelly Disrtrict, T.S.

Please take notice that above named petitioner filed the above O.P. against above respondent for custody of child i.e. Chithakari Sanvith S/o.Kiran. The same is stands posted to on **22-12-2023** for the appearance of respondent in the matter. Therefore respondent and any other interested persons in the above matter hereby **22-12-2023 at 10-30** requested to be present before above mentioned court on A.M. in person or through an advocate. Failing which the matter will be decided in accordance with law.

(BY ORDER OF THE COURT)
Sd/-
KATUKAM SRINIVAS
ADVOCATE,
COUNSEL FOR PETITIONER
(Vill&Mdl) MANTHANI-505184
Dist: PEDDAPALLI (T.S)

FORMAT C-1

(for Candidate to publish in News paper, TV)

Declaration about Criminal Cases:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) 536 of 2011 (Public interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name of Address of Candidate : NELIKANTI RAMU
H.No.16-9-254, Kalyan Nagar, Godavarikhani.

Name of Political Party : Independent
Name of the Election : Telangana state Legislative Assembly
Name of Constituency : 023-RAMAGUNDAM

I, NELIKANTI RAMU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Sections(s) of Acts concerned and brief description of offence(s)
1.	PRINCIPAL JMFC at GODAVARIKHANI	CR No. 136, CC No.904/2020 GDK PS-II Town	Trail	427, 447
2.	1ST Addl JMFC at GODAVARIKHANI	CR No. 188/2020, CC No. 333/2020 GDK PS I-Town	Trail	290, 324, 323, R/W 34
3.	JMFC at Mancherial	CR No. 562/2021, PS Mancherial, CC No. 333/2022	Trail	341, 506, R/W-34

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.	Maximum Punishment Imposed.
1	NIL	NIL	NIL
2	NIL	NIL	NIL
3	NIL	NIL	NIL

* In the case to council to states or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of Constituency

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
7
రాజన్న సిరిసిల్ల
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

కార్మికుల పక్షాన నిలబడిన వారికే ఓట్లు వేస్తాం

కార్మిక, ప్రజాసంఘాల నాయకుడు అరుణ్ కుమార్



నవతెలంగాణ - వీర్నపల్లి

కార్మికుల పక్షాన నిలబడిన వారికే మా కార్మికుల ఓట్లు వేస్తామని కార్మిక, ప్రజా సంఘాల నాయకుడు అరుణ్ కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం జాలపల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన కార్మికులకు మొదటగా సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి హాజరయ్యారు. కార్మిక, ప్రజాసంఘాల ప్రతినిధి మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కార్మికుల బతుకులు మారడం లేదని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికుల జీవితాల్లో వెలుగులో నింపే వారే కరువయ్యారని వాపోయారు. కార్మికుల సమస్యలు పరిష్కరించిన వారికే మా కార్మికుల ఓట్లు వేస్తామని అన్నారు. రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి జరిగేలా పెడితేనే కార్మికుల అండ ఉంటుందని అన్నారు. కార్మికులకు సమానపనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాన్ని పెంచి, పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మండలంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర పేదలకు పోడు పట్టాలి ఇవ్వాలని కోరారు. పోడు భూముల కోసం పోరాడిన ప్రజాసంఘాల నాయకులపై, పోడు రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని అన్నారు. వీర్నపల్లి వెంకట్ రాయిని చెరువులో భూములు కోల్పోయిన 80కుటుంబాల భూ నిర్వాసితులకు దళిత భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వేలాది మంది కార్మికులు కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ కార్మిక భవనం లేకపోవడంతో ప్రతి నెల చెట్ల కింద సమావేశాలు జరుపుకుంటు ఇబ్బందులు పడుతున్నామని మండల కేంద్రంలో కార్మిక భవనం నిర్మాణం చేయాలని కోరారు. పై సమస్యల పరిష్కారాలు పరిష్కారానికి అండగా నిలబడిన వారికే కార్మికుల మద్దతు ఉంటుందని చెప్పారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య, హమాలీ సంఘం మండల అధ్యక్షుడు అన్నారం రాజేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దేవయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమికుల ఆత్మహత్య..



నవతెలంగాణ - కోనరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ శివారులో ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన సామల లక్ష్మీనారాయణ, ఇందిర దంపతులు కొన్నేళ్లుగా సిరిసిల్లలోని టెక్స్టైల్ పార్క్ నివాసం ఉంటున్నారు. వీరికి కుతురు, కుమారుడు ఉన్నారు. కూతురు నవీనకు వివాహమైంది. కుమారుడు శ్రీధర్(20) టెక్స్టైల్ పార్క్‌లోనే ఐటీఐ రెండో సంవత్సరం డీజిల్ మెకానిక్ చదువుతున్నాడు. వీరి ఇంటి పక్కనే ఒబుళాపూర్ గ్రామానికి చెందిన చెల్ల రాజు-రేణుక దంపతులు కొంతకాలంగా ఉంటున్నారు. వీరికి కుతురు సంధ్య(17), కుమారులు సురేశ్, ఆనంద్ ఉన్నారు. సంధ్య, శ్రీధర్ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే వీరి పెండ్లికి పెద్దలు ఒప్పుకోరని భావించి రెండురోజులుగా కలిసి తిరుగుతున్నారు. సంధ్య కనిపించడంలేదని మంగళవారం తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్లో బంధువులు ఫిర్యాదు చేశారు. బుధవారం సాయంత్రం మామిడిపల్లి-కనగర్తి గ్రామాల మధ్య మూలవాగులో ఓ పత్తిచేను వద్ద ఇద్దరు మృతిచెంది ఉన్న విషయాన్ని గొర్రెకాపరులు గమనించి గ్రామస్తులకు తెలిపారు. వారివద్ద గడ్డిమందు డబ్బా ఉండడంతో గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని భావిస్తున్నారు. వీరి ఫోన్, బ్యాగ్ వేములవాడలోని ఓ దాబా సమీపంలో లభించాయి. సిరిసిల్ల రూరల్ సిఐ సదన్‌కుమార్, కోనరావుపేట, తంగళ్లపల్లి ఎస్సైలు అంజనేయులు, వెంకటేశ్వర్లు, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - గంభీరావుపేట : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జగదాంబ తండాలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన పింటూ సింగ్ వ్యాపార నిమిత్తం వేములవాడలో ఉంటున్నాడు. బుధవారం గంభీరావుపేట నుండి బైకుపై పింటూ సింగ్ మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి వెళ్తున్నాడు. పెద్దమ్మ నుండి గంభీరావుపేటకు వెళ్తున్న డీసీఎంను మార్గమధ్యంలోని జగదాంబ తండా వద్ద బైక్ ఢీకొట్టగా పింటూ సింగ్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న గంభీరావుపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణను ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ - సిరిసిల్ల : శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ కేంద్రంలో బిఎస్ఎఫ్, జిల్లా జిల్లా పోలీసు సిబ్బందితో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు సిఐ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి నేతన్న చౌక్ వద్ద నుండి సంజీవయ్య నగర్, ఆనంతనగర్, అశోక్ నగర్, పద్మనగర్,అంబికనగర్, జేపీనగర్, లలిత నగర్, రాజీవ్ నగర్ వరకు బిఎస్ఎఫ్ బలగాలు, జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్ఐ మల్లేశం, ఆర్ఎస్ఐలు రాజు, రమేష్ పాల్గొన్నారు.

హోంగార్డ్‌కు ఆత్మీయ వీడ్కోలు



హోంగార్డును శాలువాతో సన్మానిస్తున్న ఎస్పీ అఖిల్ మహజన్

నవతెలంగాణ - సిరిసిల్ల

జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్‌గా 33సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన డి.వెంకటేశంను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహజన్ పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తు వెల్ఫేర్ ఫండ్ నుండి ఆర్థిక సహాయంగా రూ.10వేల చెక్ అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన సేవను మరువమని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు రమేష్, మధుకర్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, హోమ్ గార్డ్ దేవరాజు, రవీందర్ పాల్గొన్నారు..

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైంది

ఎన్నికల నియామావళి ఉల్లంఘనాలపై కఠినంగా వ్యవహరించాలి

సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్



సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహజన్

నవతెలంగాణ - సిరిసిల్ల

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైందని.. ఎన్నికల నియామావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులను సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎన్నికల కోడ్ అమలు అయినప్పటి నుండి ఇప్పటివరకు నమోదైన ఎన్నికల కేసులు, ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరు సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. ,ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజూ,పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తరువాతి రోజు పోలీస్ సిబ్బంది నిర్వహించవలసిన విధుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా వ్యతిరేఖ చర్యలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిల్లాలో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 15 నమోదుకాగా కేసుల స్టేజ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క అధికారికి, సిబ్బందికి తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ మరియు బ్లూ కోల్ట్ సిబ్బంది పోలింగ్ కి రెండు మూడు రోజుల ముందు నుండి 24/7 పెట్రోలింగ్ చేస్తూ ఎన్నికల నియామావళి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహిస్తూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రచారి, రవికుమార్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో సీపీ తనిఖీ

నవతెలంగాణ-కరీంనగర్ క్రైం :



సైదాపూర్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని సూచించారు. పాత ఎన్నికల నేరస్తులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, హుజురాబాద్ గ్రామీణ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్.హెచ్.ఓ, సబ్ ఇన్‌స్పెక్టర్ జన్ను ఆరోగ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

లైంగికదాడి కేసులో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

నవతెలంగాణ-కరీంనగర్ క్రైం : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామానికి చెందిన పీచు శేఖర్ (35 సంవత్సరాలు, తండ్రి ముత్యంరెడ్డి) అదే గ్రామానికి చెందిన వికలాంగురాలైన మైనర్ బాలికపై 2023 ఫిబ్రవరి 6న ఒంటరిగా ఉన్న సమయంలో లైంగికదాడికి పాల్పడ్డాడు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన అనంతరం స్థానిక పోలీసులు చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో ముద్దాయి అయిన పీచు శేఖర్‌ని కరీంనగర్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ కోర్టులో పలుమార్లు హాజరు పరచగా, కేసు వివరాలు పూర్తిగా పరిశీలించిన అనంతరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జీ జస్టిస్ శ్రీవాణి బుధవారం ముద్దాయిని, నేరస్తునిగా గుర్తించి 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్షతో పాటు 6వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసినందుకు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్ రమేష్, వి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్, బి.రాజేష్, ఎస్ఐ చిగురుమామిడి పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్స్, డి.శ్రీనివాస్, డి.సతీష్ కుమార్‌రెడ్డిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్నికల కోడ్‌పై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ - కోనరావుపేట : ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసు నమోదు చేస్తామని ఎస్సై అంజనేయులు అన్నారు. కొనరావుపేట మండలం మంగళపల్లి, సుద్దాల, పల్లిమక్త, నాగారం గ్రామాల్లో గురువారం ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల కోడ్ అమలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో గొడవలకు దిగి కేసులు పాలయ్యి ఇబ్బందులు పడొద్దన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ ప్రజలు పూర్తిగా సహకరించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే 100 డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, బ్యాంక్ లావాదేవీల పై ఏమైనా అనుమానాలు ఉంటే నేరుగా బ్యాంక్లో సంప్రదించాలన్నారు. ఆయన వెంట ఏఎస్సై రఘుపతిరెడ్డి ఉన్నారు.

'తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్'

నవతెలంగాణ సిరిసిల్ల టౌన్ : మలిదశ ఉద్యమంలో 14 ఏండ్ల పాటు పోరాడిన ఉద్యమకారులను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బుస్స వేణు ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులని పక్కనపెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ ద్రోహులను అక్కున చేర్చుకుందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇవ్వడం పట్ల స్వాగతిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో గోనె ఎల్లప్ప, కుసుమ విష్ణు కొమ్మురాజుల ఐలయ్య కుసుమ రఘురాములు, మెరుగు భూమయ్య పాల్గొన్నారు.

c
m
y
k

గోపాల్‌రావుపేట మండలాన్ని ఏర్పాటు చేస్తాం

- చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి మూలా,ప్రతి గడప నాదే
- స్థానిక బిడ్డను.. అభివృద్ధి చేసిన ఆశీర్వదించండి..
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - రామడుగు

'మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గంలోని ప్రతి మూలా, ప్రతి గడప నాదేనని' చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. గోపాలరావుపేటలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని, స్థానిక బిడ్డనైనా నన్ను ఆశీర్వదించాలని కోరారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని, ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదన్నారు. పార్టీలకు అతీతంగా తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దుకోబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా, అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. రుద్రారం, రంగసాయిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకుడు ముంజాల రాములు గౌడ్ తోపాటు 200 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సుంకె రవిశంకర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకుడు, రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, కొక్కెరకుంట సింగిల్విండో చైర్మెన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి,పార్టీ అధ్యక్షుడు గంట్ల జితెందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, జూపాక కరుణాకర్,కలిగేటి లక్ష్మణ్, ఎడవెల్లి నరెందర్‌రెడ్డి, గుండి ప్రవీణ్, లంక మల్లేషం, ఎడవెల్లి మల్లేషం, వొంటెల అమరెందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం


మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

నవతెలంగాణ-గంగాధర

ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. సుంకె రవిశంకర్ తను స్వంతంగా అభివృద్ధి చెందాడే తప్ప ప్రజా సంక్షేమం పట్టించుకోలేదని ఆరోపించారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి, బూరుగుపల్లి, లింగంపల్లి గ్రామాల్లో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి వద్ద శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జి నిర్మాణానికి ఐదేళ్లు గడుస్తున్నా నిర్మాణంపై ఎమ్మెల్యే శ్రద్ధ చూపలేదన్నారు. ఎమ్మెల్యే తన సొంత గ్రామమని చెప్పుకునే బూరుగుపల్లిలో అభివృద్ధి పనుల జాడే లేదన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామన్నారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అవినీతికి చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. ఆపదలో అండగా ఉండి అక్కున చేర్చుకొని కడుపులో పెట్టుకొని కాపాడుకున్న బూరుగుపల్లి గ్రామానికి ఎమ్మెల్యే రవిశంకర్ చేసిందేమీ లేదని ఆరోపించారు. బూరుగుపల్లి గ్రామంలో గడిచిన ఐదేళ్లలో తట్టెడు మట్టి పోయలేదని ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకుల దుబ్బాసి బుచ్చయ్య, గుజ్జుల బాపిరెడ్డి, పుల్కం నరసయ్య, బండపల్లి యాదగిరి, కర్ర విద్యసాగర్ రెడ్డి, పుల్కం గంగన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన

హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్


మాట్లాడుతున్న వొడితల ప్రణవ్

నవతెలంగాణ - వీణవంక

మాజీ ప్రధాని ఇందిరమ్మ కోరుకున్న సుపరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని లస్మక్కపల్లి, రెడ్డిపల్లి, శ్రీరాములపేట, కోర్కల్, నరసింహులపల్లి గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలనిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్, నిరుద్యోగ భృతి, తదితర హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా యువత ఆత్మహత్యలకు కారణమైందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను, డిజిటల్ లైబ్రరీలను, స్మాల్ ఇండస్ట్రీస్ ను ఏర్పాటు చేసి తీరుతామని తెలిపారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. మీకు అండగా ఉండి మీ కష్టసుఖాలు పాలు పంచుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్‌రెడ్డి, టిపిసిసి సభ్యుడు కర్ర భగవాన్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, సుఖాసి యాదగిరి, వడ్డేపల్లి కొమురయ్య, స్వామి, జునూతుల మధుకర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానలో డీఎంహెచ్‌ఓ తనిఖీ



నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని కందికట్కూర్ పల్లె దావాఖాన (సబ్‌సెంటర్)ను సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఇమ్మునైజేషన్ సెషన్‌ను క్లుప్తంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. మాట్లాడుతూ అన్నిరకాల వైద్య సేవలు ప్రజలకు అందేలా చూడాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శరణ్యా, డాక్టర్ కట్ట రమేశ్, పల్లె దవాఖానా డాక్టర్ సుమన్, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

- పోలింగ్‌పై పూర్తి అవగాహన పెంపొందిచుకోవాలి
- అధికారుల శిక్షణలో సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ సిరిసిల్ల

ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులది కీలకపాత్ర అని.. పోలింగ్‌ను సమర్ధవంతంగా నిర్వహించాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సూచించారు. బుధవారం సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని గీతానగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ లోపల, వెలుపల కార్యకలాపాల నిర్వహణ, ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి - చేయకూడని అంశాలను కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎన్నికల్లోపోలింగ్ నిర్వహణ రోజు ముఖ్యమైందని, పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తప్పకుండా చదవడమే కాకుండా, అందులోని అన్ని నియమాలను పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నిబంధనలు, నియమాల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని ఆయన కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్‌లిస్టు తయారు చేసుకొని విధులు నిర్వహించాలనీ చెప్పారు. మొదటి సారిగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో రెండు బ్యాలెట్ యూనిట్ లను ఉపయోగిస్తున్నందున బ్యాలెట్ యూనిట్ లు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్‌ల అమరిక, పోలింగ్ నిర్వహణ పై సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలని ట్రైనర్‌లకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బంది సందేశాలను నివృత్తి చేశారు.

ఫెలిసిటేషన్ కేంద్రాల పరిశీలన

ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకుని ఎన్నికల పోలింగ్ శిక్షణ కు వచ్చిన పిఓ, ఏపీవో, ఓఓ ఓ సిబ్బందికి గీతానగర్ జెడ్పి హెచ్ఎస్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఎ న్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాలలో సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ సిరిసిల్ల తహశీల్దార్ కార్యాలయంలో హెూమ్ ఓటింగ్ జరుగుతున్న విధానం, ఇండ్ల వద్దకు వెళ్లి రహస్య బ్యాలెట్ ద్వారా వారి ఓటును వేయించి సీల్డ్ కవర్‌లో సేకరించడం, వాటినీ స్ట్రాంగ్ రూంలలో భద్రపరచడం తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హెూమ్ ఓటింగ్ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే సిరిసిల్ల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రం పై కార్యాలయ సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట సిపిఓ పీబీ శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కరీంనగర్ రూరల్ ఏసీపీ తాండ్ర కరుణాకర్‌రావు


ఫ్లాగ్‌మార్చ్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ తాండ్ర కరుణాకర్‌రావు

నవతెలంగాణ - చొప్పదండి

ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఎవరికి భయపడకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ తాండ్ర కరుణాకర్‌రావు సూచించారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో ప్రజలకు పోలీస్ శాఖ తరపున భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే సి విజిల్ గాని, పోలీస్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందస్తుగా బైండోవర్ చేయబడిన వారు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో చొప్పదండి, మానకొండూర్, తిమ్మాపూర్ సీఐలు గోపతి రవీందర్, రాజ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, చొప్పదండి, రామడుగు, గంగాధర ఎస్సైలు ఎం.ఉపేంద్రచారి, టి.తిరుపతి, అభిలాష్, ఆర్ఎస్ఐలు, బీఎస్ఎఫ్ బలగాలు, కరీంనగర్ స్పెషల్ అసాల్ట్ టీములు మొత్తం 150 మంది పాల్గొన్నారు.

ఓటు వేసేందుకు ప్రత్యామ్నాయ ధృవీకరణ పత్రాలు ఇవే

నవతెలంగాణ - సిరిసిల్ల : ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితలో పేరుండి.. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కు లేకున్నా ఈ కింద చూపిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాల కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్జీఐ), నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌ఎఐ) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు.

పట్టణాలకు విస్తరించిన ఇసుక కుటీర పరిశ్రమ

- లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్న దళారులు
- శివాజీనగర్‌లో ఇసుక డంపు సీజ్
- పత్రికల్లో కథనాలు వచ్చేదాకా కదలని మైనింగ్ శాఖ.?

నవతెలంగాణ-రాయికల్

గ్రామాలే కాదు పట్టణంలోని పలు ప్రదేశాల్లో ఇసుక అక్రమ డంపులు పదుల సంఖ్యలో ఉన్నాయి.ఏ దిక్కున చూసినా కుప్పలు, తెప్పలుగా అక్రమ ఇసుక డంపులు దర్శనమిస్తున్నాయి. తీగ లాగితే డొంక కదులుతుందన్న చందంగా నవతెలంగాణ దినపత్రికలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా, కుటీర పరిశ్రమగా ఇసుక దందా శీర్షికలతో ప్రచురితమైన వరుస కథనాలతో మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారుల్లో చలనం వచ్చింది.

లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న దళారులు

మండలంలోని పలు గ్రామాలతో పాటుగా రాయికల్ పట్టణంలో అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. సమీప గోదావరి పరివాహక ప్రాంతాలు,పెద్ద వాగుల నుంచి అక్రమ ఇసుకను తరలించి కొన్ని ప్రదేశాల్లో డంపులుగా నిల్వ చేస్తూ, సన్నపు ఇసుకగా మార్చేందుకు యంత్రాలు ఏర్పాటు చేసుకొని మరి అక్రమ ఇసుక దందా చేస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న అధికారుల చూపు మాత్రం ఆ వైపుగా పడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


ఇసుకను సన్నపు ఇసుకగా మార్చేందుకు ఏర్పాటు చేసిన యంత్రం

బాధ్యత ఎవరిది.?

గతంలో ఇసుక అక్రమ రవాణా నిరోధానికి రెవెన్యూ శాఖ పరిధిలోని గ్రామ రెవెన్యూ సహాయకులను అక్రమ ఇసుక ఎక్కువగా తరలించే ప్రాంతాల్లో కాపలాగా నియమించేవారు కానీ ప్రస్తుతం ప్రభుత్వం వారిని ఆయా శాఖలకు బదిలీ చేయడం వాళ్ళ అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రస్తుతం రెవెన్యూ శాఖల అధికారులు,సిబ్బంది ఎన్నికల పనులల్లో నిమగ్నమైపోవడంతో ఇసుక రవాణాను అడ్డుకోవడం అధికారులకు సవాల్‌గా మారింది.ఇక మైనింగ్ శాఖ అధికారులు పత్రికల్లో వార్తా కథనాలు వస్తే గాని తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి.


అధికారులు పట్టుకున్న ట్రాక్టర్లు

శివాజీనగర్‌లో ఇసుక డంపు సీజ్: తహశీల్దార్

అక్రమ ఇసుక రవాణా,ఇసుక డంపు నిల్వల విషయంపై తహశీల్దార్ అబ్దుల్ ఖయ్యూంని నవతెలంగాణ వివరణ కోరగా మైనింగ్,రెవెన్యూ శాఖల సమన్వయంతో శివాజీనగర్‌లో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 40 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశామని, అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని జరిమానా విధించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ జరిపినట్లయితే ఉన్నతాధికారుల సూచన మేరకు కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజయ్యగౌడ్


విజయరమణరావుతో ఎస్సీ రాజయ్య

నవతెలంగాణ-ఓదెల

ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన రాజయ్య గౌడ్‌ను కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా డీసీసీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ నియమించారు. రాజయ్య గౌడ్ మాట్లాడుతూ.. 28 ఏండ్లుగా ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్‌లో పని చేస్తున్న నా శ్రమను పట్టుదలను చూసి జిల్లా నాయకత్వం గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్‌బాబు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయ రమణారావు, డీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

ఓటమి భయంతో కాంగ్రెస్ నేతల దాడులు

వతెలంగాణ-ముత్తారం:

మంథని నియోజ కవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు రోజు రోజుకు పెరుగు తున్న ఆదరణ చూసి జీర్ణించు కోలేని కాంగ్రెస్ నేతలు ఓటమి భయంతో దాడులకు పూనుకుంటున్నారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ముత్తారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మరో వారం రోజుల్లో ఎన్నికలు ఉన్న క్రమంలో ప్రజలను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ నేతలను నిలువరించే క్రమంలో కత్తులతో దాడులకు దిగు తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ స్వర్ణలత అశోక్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు గాదం శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్రామ మహిళ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆధ్వర్యంలో హరిపురం గ్రామ మహిళ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా శెట్టి స్వరూప, ఉపాధ్యక్షురాలిగా ఏగుర్ల భాగ్యలక్ష్మి, చేనవేన గౌతమి, ప్రధాన కార్యదర్శిగా ఏగుర్ల జ్యోతి, కార్యదర్శులుగా యార లక్ష్మి, అలువోజు లక్ష్మి, సంయుక్త కార్యదర్శిలుగా చేనవేన వసంత, చేనవేన ప్రమీల, కూస మల్లక్క, కూస లక్ష్మి, యువజన మహిళ అధ్యక్షురాలుగా పిల్లి వందన, ఉపాధ్యక్షురాలిగా చేనవేన లత, కూస రాణి, ప్రధాన కార్యదర్శిగా అనుముల ప్రియాంక, కార్యదర్శిగా అనుముల మమత,ఏగుర్ల రమ్య , సంయుక్త కార్యదర్శిగా ఏగుర్ల అఖిల, చేనవేన అశ్విత, కమిటీ సభ్యులుగా చేనవేన పుష్పలత, చేనవేన లతా, ఏగుర్ల మానస, చేనవేన నిర్మల, ఏగుర్ల సప్న , ఏగుర్ల లావణ్య, ఏగుర్ల మౌనిక, ఏగుర్ల సంధ్య, ఏగుర్ల పోషక, చందా మదునక్క, చందా కొమరక్క, పిల్లి సుజాత, ఎజ్జ సమ్మక్క, పద్మ,జంగపెల్లి రమ, జంగపల్లి స్వరూప, శేరు లక్ష్మి, బోడ విజయ, బోడ పుష్పలత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు చేనవేన సాయికుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేనవేన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన సోనియాకు కృతజ్ఞత తెలుపుదాం

ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్

నవతెలంగాణ-మల్లాపూర్

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ఆమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కృతజ్ఞత తెలుపుదాం అని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు భారత్ బచావో స్టేట్ కౌన్సిల్ సభ్యులు పేట భాస్కర్ పిలుపు నిచ్చారు. బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ముత్యంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి భారత్ బచావో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు షాహిద్ మహ్మద్ షేక్, మల్లాపూర్ అధ్యక్షులు ముద్దం చంద్రశేఖర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు కోటగిరి ఆనంద్ గౌడ్, టీపీఎస్ జేఏసీ కార్యదర్శి నూతిపెల్లి రాజం, ఎంపీటీసీ 2 మరిపెల్లి మల్లయ్య, చిట్టాపూర్ సర్పంచ్ కడకుంట్ల సాయి, వేంపేట ఉప సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, రజక సంఘం మండల కార్యదర్శి కదురుపాకు రాజేందర్, జిల్లా రైతు వేదిక నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పేట భ్యాసర్

కర్షక, కార్మికులు, గల్ఫ్ బోర్డు కోసం నా పోరాటం

ఇండిపెండెంట్ అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాసరావు

నవతెలంగాణ-మల్లాపూర్

కర్షక, కార్మికులు గల్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం కోరుట్ల నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని సీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాస్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఇండిపెం డెంట్ అభ్యర్థి సింహం గుర్తు ఓటు వేయాలని మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకులు నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో వెనుకంజలో ఉంచారని అన్నారు. గల్ఫ్ కార్మికులు, కర్షక కోరిక మేరకే ఇండిపెం డెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసేంతవరకు తన పోరాటం కొన సాగిస్తానని అన్నారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట గ్రామంలో చెన్నమనేని శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించారు.


మాట్లాడుతున్న చెన్నమనేని శ్రీనివాస్‌రావు

ఎస్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జగిత్యాల


మచ్చ శంకర్


హరికిరణ్

పట్టణంలోని ఆర్కే డీసీ కళాశాలలో జరిగిన ఎన్నికల్లో స్టేట్ టీచర్స్ యూనియన్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం ఎస్‌టీయు టీఎస్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మచ్చ శంకర్ (సారంగాపూర్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా బైరం హరికిరణ్(బుగ్గారం), జిల్లా ఆర్థిక కార్యదర్శిగా బండి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్‌లుగా రాజోజి భూమయ్య, శనిగరపు రవి , సీర్నంచ రవీందర్‌ను ఎన్నుకున్నారు. మిగతా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి ఎన్నికల అధికారులుగా శ్రీనివాస్, కిషన్ వ్యవహరించారు.

మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ కల్పించడం అభినందనీయం


మాట్లాడుతున్న మాజీ ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మంథని

మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొనడం అభినందనీయమని మాజీ సర్పంచ్ మంథని డివిజన్ నాయకుడు జనగామ నర్సింగరావు, మంథని మాజీ జడ్పీటీసీ మూల సరోజన అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు గౌరవ పెన్షన్ కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ మెనీపేస్టోలో చేర్చిన మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఐలి శ్రీనివాస్ శ్రీరాంబట్ల సంతోషిని, వోడ్నాల శ్రీనివాస్, ప్రవళిక, పోలు రజిత, సేమంతుల ఓదెలు, చంద్రు రాజమల్లు, కుడుదుల కోటేశ్వర్, కుడుదుల వెంకన్న, నాగుల రాజన్న, వేల్పుల రాజయ్య దాసరి గట్టయ్య, కౌటం నారాయణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వైఫల్యాలపై ఏఐఎస్ఎఫ్ చార్జీ షీట్



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వైఫల్యాలపై చార్జీషీట్ విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లడుతూ.. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పట్టించుకున్న పాపన పోలేదన్నారు..విద్యావ్యవస్థ వైఫల్యాలపై రాష్ట్ర కౌన్సిల్ ఆదేశాల మేరకు ఛార్జ్ షీట్‌ని విడుదల చేశామని అన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల ప్రీథం,ఉపాధ్యక్షులు స్టాలిన్, సహాయ కార్యదర్శి సోను,కోశాధికారి ఆజాద్, గణేశ్,సాయి పాల్గొన్నారు.

దాసరి మనోహర్‌రెడ్డికే మా మద్దతు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి పూర్తి మద్దతు ఇస్తున్నట్టు సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. పెద్దపల్లి బస్టాండు అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ఎస్పీ అధినేత స్వర్గీయ ములాయం సింగ్‌యాదవ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ములాయం సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బత్తిని లక్ష్మన్, వెంకటరమణ, రాకేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.